అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

● ఎస్పీ చందనా దీప్తి

నీలగిరి, ఏప్రిల్ 29 : జిల్లా అధికారుల పేర్లు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్పీ చందనా దీప్తి సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. కొందరు వ్యక్తులు ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు పేర్లు చెప్పుతూ ఆధిక వడ్డీ ఆశ చూపి పెద్ద మొత్తంలో ప్రజల నుంచి డబ్బులు సేకరించి మోసాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి వాటిలో ఫేక్ ఐడీలు క్రియేట్ చేసి ఉన్నతాధికారుల పేర్లు చెబుతూ డ్యూటీ ట్రాన్స్‌ఫర్ మీద వేరే వద్దకు వెళ్తున్నాం ఇంట్లో ఫర్నిచర్ సామన్లు తక్కువ ధరకు ఇస్తామంటూ మోసాలకు పాల్పడుతున్నట్లు కూడా ఫిర్యాదులు వచ్చాయని వివరించారు. అలాంటి వాటికి స్పందించవద్దని సూచించారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వివరించారు.

జాతరలు తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక

● మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

అమ్మవారి పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 29 : గ్రామాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని గూడూరు గ్రామంలో సోమవారం నిర్వహించిన గంగదేవమ్మ జాతరలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, నాయకులు కంపసాటి శ్రీనివాస్, చిమట మల్లయ్య, రవి, పాపారావు, కంపసాటి మధుసూదన్, ముసలయ్య పాల్గొన్నారు.

కొరటికల్‌లో బీరప్ప స్వామి కల్యాణ మహోత్సవం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పక్కన బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్

మునుగోడు,ఏప్రిల్ 29 : మండలంలోని కొరటికల్ గ్రామంలో కురుమల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి, కామారాతిదేవీల కల్యాణం సోమవారం నిర్వహించారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్ హాజరై స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు అతిథులను సన్మానించారు. కార్యక్రమంలో బీసీ యువజన జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్, రాష్ట్ర కార్యదర్శి ఘనం నర్సింహ, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మందుల సత్యం, ఎంపీటీసీ లక్ష్మమ్మ బీరప్ప, కురుమ సంఘం వల్లూరి లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ యల్లంకి యాదయ్య, భేరి గురుపాదం, యడవెల్లి సురేశ్, శ్రీశైలం, మందుల సాయిలు, మందుల అంజయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి

గుర్రంపోడ్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి

గుర్రంపోడ్, ఏప్రిల్ 29: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పాశం గోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికలకు కొద్దిరోజుల సమయమే ఉన్నందున శ్రేణులన్నీ రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలన్నారు. ఇంటింటికీ వెళ్లి గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమ పథకాలను వివరించాలని పిలుపునిచ్చారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాల్సిన అవశ్యకతను వివరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మునుకుంట్ల రాజేశ్‌రెడ్డి, కునూరు సైదిరెడ్డి, మల్లోజు నాగార్జునాచారి,వేముల యాదయ్య, మేకల నాగిరెడ్డి, వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి, కమతం వెంకట్‌రెడ్డి, వెల్దండ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

డెలివరీ వార్డులో కూలర్లను అందుబాటులో ఉంచండి

● డీసీహెచ్ఎస్ మాతృనాయక్

నకిరేకల్ ప్రభుత్వాసుపత్రిలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న మాతృనాయక్, పక్కన సూపరింటెండెంట్ పూర్ణచందర్

నకిరేకల్, ఏప్రిల్ 29 : ప్రభుత్వాసుపత్రిలోని డెలివరీ వార్డుల్లో కూలర్లను అందుబాటులో ఉంచాలని డీసీహెచ్ఎస్ మాతృనాయక్ ఆస్పత్రి సిబ్బందిని ఆదేశించారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వాసుపత్రిని సోమవారం ఆయన తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో మంచినీటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు. అంతకుముందు రిజిస్టర్లను పరిశీలించారు. ఆయన వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ పూర్ణచందర్, డాక్టర్ శ్రీనాథ్ నాయుడు, నర్సింగ్ సూపరింటెండెంట్ సునీత, సంగీత, ఆస్పత్రి కాంట్రాక్టర్ కాంపాటి శ్యామ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | మిర్యాలపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | పోచంపల్లి: 9182777638

అభ్యర్థుల ఖర్చులు జాగ్రత్తగా గమనించాలి

● ఎన్నికల వ్యయ పరిశీలకుడు కల్యాణ్ కుమార్ దాస్

సమావేశంలో మాట్లాడుతున్న వ్యయ పరిశీలకుడు కల్యాణ్ కుమార్ దాస్

నల్లగొండ, ఏప్రిల్ 29: పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా అభ్యర్థుల ఖర్చులను జాగ్రత్తగా గమనించాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు కల్యాణ్ కుమార్ దాస్ సూచించారు. జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో నల్లగొండ పార్లమెంటు స్థానంలో ఎన్నికల ఖర్చు, వ్యయానికి సంబంధించిన విషయాలపై సమీక్షించారు. ఇప్పటివరకు ఆయా పార్టీలు ఖర్చు చేసిన విషయాలు, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న ప్రకటనల ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల ఖర్చుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్‌కు ముందు అభ్యర్థులు, పార్టీలు చేసిన ఖర్చు వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత ఖాతాలో పొందుపరిచామని, నామినేషన్ తర్వాత అభ్యర్థి ఖాతాలో ఆ ఖర్చు వివరాలు నమోదు చేయడం జరుగుతుందని నోడల్ అధికారులు వివరించారు. సమావేశంలో నోడల్ ఆఫీసర్ కిరణ్ కుమార్, జిల్లా ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎక్సైజ్ నోడల్ ఆఫీసర్ సతీశ్, మీడియా నోడల్ అధికారి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

నల్లగొండ, ఏప్రిల్ 29 : లోక్‌సభ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు, సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్, మాణిక్ రావు, సూర్యవంశీ సమక్షంలో ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన సోమవారం నిర్వహించారు. సూక్ష్మ పరిశీలకుల రెండో విడుత నిర్వహించిన ర్యాండమైజేషన్‌లో మొత్తం 329 మందికి 20 శాతం రిజర్వ్‌తో కలుపుకొని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా విధులను కేటాయించారు. రెండో విడుత ర్యాండమైజేషన్ నిర్వహించిన సూక్ష్మ పరిశీలకు మేశిన ఉదయాదిత్య భవన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు శిక్షణ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు, డీఈఓ భిక్షపతి, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ఎల్‌డీఎం శ్రామిక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో ఉన్న అనుబంధంతోనే పార్టీ మారాను

● మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 29 : పదవుల కోసం పార్టీ మారలేదని, 50 ఏండ్లుగా తమ తండ్రి గంగాధర్‌కు కాంగ్రెస్‌తో ఉన్న అనుబంధం కారణంగానే పార్టీ మారినట్లు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తెలిపారు. మిర్యాలగూడలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డితో తన తండ్రి గంగాధర్‌కు సుదీర్ఘకాలంగా సత్సంబంధాలు ఉన్నాయని, ఆయన కుమారుడు ఎంపీగా పోటీ చేస్తున్నందున వారికి సపోర్ట్ చేసేందుకే పార్టీ మారినట్లు భార్గవ్ స్పష్టం చేశారు. తనతోపాటు మరో 12 మంది కౌన్సిలర్లు, 15మంది వార్డు ఇన్‌చార్జిలు పార్టీ మారినట్లు వివరించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తమ వర్గాన్ని కూడా కలుపుకోనిపోతే వారితో కలిసి పనిచేస్తామని లేని పరిస్థితుల్లో సొంతంగానే తమవంతు కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామన్నారు.

అవినీతిని కప్పి పుచ్చుకునేందుకే కాంగ్రెస్‌లో చేరిక

● కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి

పదేండ్లుగా మున్సిపల్ చైర్మన్‌గా తిరునగరు భార్గవ్ ఆయన భార్య నాగలక్ష్మి ఎన్నో పనుల్లో అవినీతికి పాల్పడ్డారని, వాటిని కప్పి పుచ్చుకునేందుకే పార్టీ మారారని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలు ఆరోపించారు. భార్గవ్ ఆయన వర్గం కాంగ్రెస్ పార్టీలోకి రావడం వల్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి మెజారిటీ తగ్గుతుందని, పెరిగే ప్రసక్తే లేదని తెలిపారు. రఘువీర్‌రెడ్డి గెలుపు కోసమే పని చేసేవారైతే పార్టీ మారకుండా కూడా సహకరించవచ్చని అన్నారు. భార్గవ్ మున్సిపల్ చైర్మన్‌గా ఉండి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. వర్గ విభేదాలు సృష్టించే భార్గవ్ లాంటి వ్యక్తులను ఏ పార్టీ కూడా సహించదని అన్నారు. మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ మొత్తం ముక్తకంఠంతో భార్గవ్, ఆయన అనుచరుల చేరికలను ఖండిస్తుందని తెలిపారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను త్వరగా పూర్తి చేయాలి

● డీఈఓ భిక్షపతి

రసూల్‌పూర్‌లో అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న డీఈఓ భిక్షపతి

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 29: అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని డీఈఓ బొల్లారం భిక్షపతి ఆదేశించారు. మండలంలోని జీకే అన్నారం ప్రాథమిక పాఠశాల,రసూల్‌పూర్ ఎంపీపీఎస్ పాఠశాలల్లో ఎలక్ట్రిషన్ , తాగునీటి సౌకర్యం వంటి పనులను సోమవారం ఆయన పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభం నాటికి పూర్తి చేయాలని సూచించారు.

బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగానికే ముప్పు

● మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ చెన్నయ్య

నీలగిరి, ఏప్రిల్ 29 : కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తొలగిస్తారని, రాజ్యాంగాన్ని మార్చివేస్తామని ఆ పార్టీ పెద్దలే చెబుతున్నారని రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే కేంద్రంలో బీజేపీని గద్దె దించాలని మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన సంఘం సమావేశంలో జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు అధ్యక్షతన మాల మహానాడు, మాల ప్రజా సంఘాల జేఏసీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పాలనలో దళిత, గిరిజన మైనార్టీలతో పాటు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వారిపై దాడులు నిత్యం జరుగుతున్నాయన్నారు. సమావేశంలో బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజి రమేశ్, మన్నె శ్రీధ రావు, లకుమాల మధుబాబు, మల్లికంటి శ్రీనివాస్, వినయ్ కుమార్, రాజేశ్ పాల్గొన్నారు.

చిత్రలేఖనంపై అవగాహన

చిట్యాల, ఏప్రిల్ 29 : మండలంలోని గుండ్రాంపల్లి గ్రంథాలయం సమాచార కేంద్రంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రముఖ పాఠ్య పుస్తక చిత్రకారుడు కూరెళ్ల శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శిబిరంలోని విద్యార్థులకు చిత్రలేఖనంలో మెళకువలు, చిత్రాలు లైనింగ్ తీసుకునే విధానం, రంగులు వేసే విధానంలో మెలకువలు నేర్పించి, అవగాహన కల్పించారు. విద్యార్థులకు చిత్రలేఖనానికి సంబంధించిన మెటీరియల్‌ను అందజేశారు. గ్రంథాలయ అధ్యక్షుడు అనుమల శ్రీనివాస్ ఈ సందర్భంగా కూరెళ్ల శ్రీనివాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కథా రచయిత కే.రవి, ఎల్లంకి లక్ష్మణాచారి, గరిసె అంజయ్య, గోపగోని శ్రీనివాసు, గరిషె చిట్టిబాబు, శేషగిరి, బూరుగు గోపికృష్ణ పాల్గొన్నారు.

చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తే కేసులు: డీఈ కేశవ్

బాబుసాయిపేటలో చెరువు వద్ద రైతులుతో మాట్లాడుతున్న డీఈ కేశవ్, జేఈ నరేశ్

త్రిపురారం, ఏప్రిల్ 29: చెరువుల్లో అనుమతి లేకుండా అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తే కేసులు తప్పవని ఎన్ఎస్పీ డీఈ కేశవ్ అన్నారు. సోమవారం నమస్తే తెలంగాణాలో వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. మండలంలోని బాబుసాయిపేట గ్రామంలో దళారులు చెరువు మట్టిని తరలిస్తుండడంతో ఆ వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఇంకా ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల పంట పొలాలకు చెరువు మట్టి కావాల్సి వస్తే దరఖాస్తు పెట్టుకుంటే పరిశీలించి అనుమతి ఇస్తామని ఆయన తెలిపారు. ఆయన తోపాటు ఎన్ఎస్పీ జేఈ నరేశ్, మైనింగ్ అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.

వెబ్‌సైట్‌లో మోడల్ స్కూల్ ఎంట్రెన్స్ కీ

రామగిరి, ఏప్రిల్ 29 : తెలంగాణ మోడల్ స్కూల్స్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి, 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశానికి ఈనెల 7న నిర్వహించిన ఎంట్రెన్స్ టెస్టు కీ, ప్రశ్నాపత్రాలను అందుబాటులో ఉన్నాయని డీఈఓ భిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష రాసిన విద్యార్థులు http;// telanganams.cgg.gov.inలో చూసుకోవాలని సూచించారు..

బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, ఏప్రిల్ 29: మేడే సందర్భంగా పట్టణంలోని రెడ్డికాలనీలోగల పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించే బీఆర్ఎస్ పట్టణ కమిటీ సమీక్షా సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సాయంత్రం 4.30 గంటలకు నిర్వహించే సమావేశానికి బీఆర్ఎస్ కౌన్సిలర్లు, పార్టీ వార్డు ఇన్‌చార్జిలు, అన్ని విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు అందరు సకాలంలో హాజరు కావాలని కోరారు.

వడదెబ్బతో ఇద్దరు మృతి

నర్సయ్య (ఫైల్)

త్రిపురారం, ఏప్రిల్ 29 : జిల్లాలో వడదెబ్బకు వృద్ధుడు, బాలుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. త్రిపురారం మండల కేంద్రానికి చెందిన చెంచాల నర్సయ్య(65) తన వాటర్ ప్లాంట్ వద్ద మూడ్రోజుల క్రితం ఉదయం నుంచి సాయంత్రం వరకు పని చేయడంతో ఎండ వేడిమికి ఆదివారం అస్వస్థతకు గురయ్యాడు. స్థానిక వైద్యుడి వద్దకు తీసుకెళ్లి చికిత్స అందించగా ఆదివారం రాత్రి నర్సయ్య తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందాడు. మృతదేహానికి బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నగిరి వెంకన్న, సాయి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అజ్మాపురం గ్రామానికి చెందిన మాచర్ల రాజశేఖర్ కుమారుడు కౌషిక్ (12) రెండ్రోజులు ఇంటిబయట అడుకుంటూ వడదెబ్బకు గురయ్యాడు. దాంతో తీవ్ర అస్వస్థతకు గురై సోమవారం మృతి చెందాడు.

తుంగపాడు బంధంపై మోటార్లు చోరీ

త్రిపురారం, ఏప్రిల్ 29: మండలంలోని రాగడప గ్రామ శివారులోని తుంగపాడు బంధంపై ఏర్పాటు చేసుకున్న మూడు మోటార్లను ఆదివారం రాత్రి గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లినట్లు మోటార్ యజమానులు బొల్లం అంజయ్య, ధనావత్ శంకర్, ధనావత్ హన్మ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం పొలం వద్దకు వెళ్లినప్పుడు మోటార్లు ఉన్నాయని, సోమవారం ఉదయం 9 గంటల సమయంలో పొలం వద్దకు వెళ్లి చూసినప్పుడు పుట్‌బాల్, వాటర్ పైపులు కోసి మోటార్లు ఎత్తుకెళ్లినట్లు చెప్పారు. ఈ విషయంపై త్రిపురారం పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టినట్లు పేర్కొన్నారు. దరఖాస్తు స్వీకరించి కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ కె.వీరశేఖర్ తెలిపారు.

టీఎస్ ఎప్‌సెట్‌కు ఉమ్మడి జిల్లాలో రెండు సెంటర్లు

రామగిరి, ఏప్రిల్ 29 : తెలంగాణ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(టీఎస్ ఈఏపీ సెట్)- 2024 దరఖాస్తుల గడువు ముగిసింది. కంప్యూటర్ బేస్డ్ పద్ధతిలో జరిగే పరీక్షకు ఈసారి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. నల్లగొండ జిల్లాలో ఇంజినీరింగ్ విభాగంలో 1,285 మంది, అగ్రికల్చర్ విభాగంలో 771 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. కోదాడ పరీక్ష కేంద్రంలో ఇంజినీరింగ్ విభాగంలో 3,570 మంది, అగ్రికల్చరల్ విభాగంలో 2,142 మంది హాజరుకానున్నట్లు అధికారులు వెల్లడించారు. మే 7 నుంచి 11 వరకు పరీక్షలు జరుగనున్నాయి.

ప్రభుత్వ ఆఫీసులో ప్రైవేటు దందా..!

● గిర్ధావర్ అసిస్టెంట్ పేరుతో మహిళ హల్ చల్
● అర్జీలు, ధృవీకరణ పత్రాల జారీలో కీలక పాత్ర
● తాసీల్దార్ ఆగ్రహం తో ఐబీ కార్యాలయంలో తిష్ట

నీటిపారుదల శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో పత్రాలు ధృవీకరించే పనిలో మహిళ

నిడమనూరు, ఏప్రిల్ 29 : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల దందా జోరుగా సాగుతున్నది. కార్యాలయంలో విధులు నిర్వర్తించే ఓ అధికారి సహాయకురాలి నంటూ చెప్పుకుంటున్న ఓ మహిళా బీఎల్ఓ (బూత్ స్థాయి అధికారి) కార్యాలయంలో తిష్ట వేసి హల్ చల్ చేస్తున్నది. రెవెన్యూ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, కుల, ఆదాయ, భూ విలువ, వ్యవసాయ ఆదాయ ధ్రువీకరణ పత్రాల మొదలైన పనులన్నీ ఆమె కనుసన్నల్లోనే కొనసాగతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా సదరు అధికారికి వచ్చే అర్జీలతో పాటు, విలువైన ప్రభుత్వ పత్రాలు ఆమె వద్ద దర్శనమిస్తుండడం గమనార్హం. గతంలో వీరి దందా పట్ల తాసీల్దార్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ కార్యాలయంలోకి రావద్దంటూ ఆదేశించగా పక్కనే ఉన్న నీటిపారుదల శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలోకి మకాం మార్చి టేబుళ్లు, కుర్చీలు ఏర్పాటు చేసుకుని కార్యాలయ దస్త్రాలతో అక్కడే పనులు చక్కబెడుతున్నది. ప్రభుత్వ విధుల్లో జోక్యంపై మండల అధికారి మందలించినట్లు విశ్వసనీయ సమాచారం. కాగా ఆమె లేకుంటే పనులు పూర్తి చేయలేనని సదరు గిర్ధావర్ తెగేసి చెప్పినట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. ప్రైవేటు మహిళా దందాలపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. విషయమై తాసీల్దార్ కృష్ణయ్య వివరణ కోరగా గతంలో సదరు మహిళను కార్యాలయంలోకి రావద్దంటూ ఆదేశించామని తెలిపారు. ప్రభుత్వ సేవలకు సంబంధించిన పత్రాలను తమ కార్యాలయ అధికారి మహిళకు అప్పగించిన విషయమై విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమ అవసరాల కోసం నేరుగా కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఇక నీటిపారుదల శాఖ డీఈ శ్రీనివాస్ వివరణ కోసం ఫోన్‌లో యత్నించగా అందుబాటులో రాలేదు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జీఎంఆర్ సంస్థ మేనేజర్ రమేశ్

కేతేపల్లి, ఏప్రిల్ 29 : మండలంలోని కొర్లపహాడ్ టోల్ ప్లాజ్ వద్ద జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జీఎంఆర్ సంస్థ మేనేజర్ రమేశ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవిలో టోల్ ప్లాజ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, ప్రయాణికులు మంచినీటిని వృథా చేయకుండా వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టోల్ మేనేజర్ శివకుమార్, శ్రీనివాస్, రవితేజ, సాయినాథ్, జ్ఞానేందర్, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నరేశ్ పాల్గొన్నారు.

బీజేపీలో బీసీలకు స్థానం లేదు

● బీజేపీ నేత పాలకూరి రవి గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న రవి

నల్లగొండ, ఏప్రిల్ 29: బీజేపీలో బీసీలకు స్థానం లేదని... అందుకే ఆ పార్టీ ప్రాథమిక, క్రియాశీలక సభ్యత్వాలకు నాతో పాటు నా సతీమణి, భాజీరా మారం బూత్ కమిటీ అధ్యక్షురాలు పాలకూరి రమాదేవి రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా మాజీ మీడియా కన్వినర్ పాలకూరి రవి గౌడ్ అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీలో బండి సంజయ్ లాంటి వ్యక్తులపైనే దాడి చేసిన వ్యక్తులు నల్లగొండ పార్లమెంట్ టికెట్ ఇవ్వడంతో బీసీలు ఆ పార్టీకి మద్దతు ఇచ్చేందుకు సుముఖంగా లేరని అన్నారు. గుండగోని మైసయ్య వర్ధంతి సభకు సైదిరెడ్డి హాజరు కాలేదని ప్రశ్నించినందుకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి దాడి చేసినప్పటికీ ఏ ఒక్కరూ ఖండించలేదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఎంపీగా పోటీలో ఉంటున్నట్లు ప్రకటించారు. సమావేశంలో పాలకూర